


# కలిసిన మనుషులు... కలవని మనసులు..?

2 లో

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు అనేది నానుడి. దానికి తగినట్లుగానే భద్రాచలం నియోజకవర్గంలో రోజు రోజుకి మారుతున్న రాజకీయ పరిణామాలు. నాడు ఒకరికొకరు ప్రధాన ప్రత్యర్థులు. నువ్వా నేనా అన్నట్లు కొనసాగిన రాజకీయ ఎత్తుకు పైఎత్తులు. గెలుపోటముల సంగతి ఎలా ఉన్నా కానీ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే దూరం ఆ నాయకుల మధ్యే కాక, వారి అనుచరులు, కార్యకర్తల మధ్య కూడా ఉత్పన్నమైన అదే తీరు. అలాంటి ఇద్దరు నాయకుల మధ్య సఖ్యత ఎలా కుదిరింది? సఖ్యత కుదిరిందా లేక అధిష్ఠానం సూచనల మేరకు కలుసుకున్నట్లు సీన్ క్రియేట్ చేసి ఇటు ప్రజలలో అటు కార్యకర్తలలో గందరగోళ వాతావరణాన్ని నెలకొల్పుతున్నారా? అని చర్చించుకుంటున్న రాజకీయ విశ్లేషకులు..

■ భద్రాచలం, ప్రజాజ్యోతి




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 23 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5


## అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై కలెక్టర్ సమీక్ష

ఎంపికైన పాఠశాలలకు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

వేసవిలో నీటి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి




2లో



# అర్ధరాత్రి.. అక్రమ మైనింగ్...

2 లో

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు..

సొసైటీ ర్యాంపుల్లో బినామీ కాంట్రాక్టర్ల పెత్తనం

అక్రమంగా తరలిపోతున్న సహజ సంపద

లారీ లోడింగ్ చేయాలంటే అదనంగా 3 వేలు చెల్లింపు..

సీఎం ఆదేశాలను లెక్కచేయని మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులు

జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహజ సంపదలకు పెట్టింది పేరు. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతం అవడంతో ఇసుక సంపదకు కొదవలేదు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరదల కారణంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు కొన్ని సొసైటీ ర్యాంపులకు అనుమతులు ఇచ్చింది. దీని ద్వారా గిరిజనుల ఆర్థిక స్వలంబన ఏర్పడుతుందని ప్రభుత్వం భావించింది. కానీ అమాయక గిరిజనులను కొందరు బినామీ కాంట్రాక్టర్లు డబ్బు ఆశ చూపి వారికి నయానో, భయానో ముట్టజెప్పి సహజ సంపదను గద్దల్లా తన్నుకు పోతున్నారు. భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం పెద్దపల్లి గ్రామంలో గల ఇసుక ర్యాంపు పై మాఫియా కన్నుపడింది.

# అర్ధరాత్రి అక్రమ మైనింగ్..

భద్రాద్రి కొత్తగూడెం ప్రజాజ్యోతి ప్రతినిధి:

ఈ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి పేరుతో భారీగా అక్రమాలకు పాల్పడు తున్నారు. అర్ధరాత్రిలో భారీ యంత్రాలతో గోదావరి నది మధ్యలో తవ్వేస్తూ జీవనదిని కాస్త బొందల గడ్డగా మార్చేస్తున్నారు. అనుమతులు పొందిన ప్రదేశాన్ని విడిచి ఇష్టానుసారంగా అనుమతి లేని చోట కూడా ఇసుక తవ్వకాలు జరుపు తున్నట్లు సమాచారం. ఈ ఇసుక క్వారీలో జరుగుతున్న అవకత వకలను బయటపెట్టేందుకు స్థానిక విలేకరులు గాని, జిల్లా ప్రతినిధులు గాని అటువైపుగా వస్తే కొందరు వ్యక్తులతో బెదిరింపులకు గురి చేయడమే కాక, దాడులకు సైతం సిద్ధపడుతున్నరని తెలుస్తోంది.

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పట్టించుకోని అధికారులు..**

పరిపాలనపరంగా కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమవు తున్నట్లు మీడియా ముఖంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నూతన ఇసుక పాలసీ ప్రకారం గతంలో అనుమతి పొందిన కాంట్రాక్టర్లు స్టాక్ పాయింట్లలో డంపు చేసుకున్న ఇసుకనే బుక్ చేసుకున్న వారికి విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఇసుక అక్రమ తవ్వకాలు జరగకూడదని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా విజిలెన్స్ విభాగాలతో తనిఖీలు చేపట్టాలని అధికారులను సూచించారు. కానీ ఇసుక క్వారీల్లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి, పగళ్ళు జరుగుతున్న తవ్వకాలను అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. చర్ల మండలం పెద్దపల్లి ర్యాంపు పై అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ మైనింగ్, టిఎస్ఎండిసి అధికారులు అటువైపుగా వెళ్లకపోవడం విశేషం. లోడింగ్ కి వెళ్లే ప్రతి లారీ డ్రైవర్ నుండి ఇసుక లోడ్ చేసేందుకు అక్షరాల 3వేల రూపాయలు అదనంగా దోచుకుంటూ ఉంటే అరికట్టాల్సిన అధికారులు పట్టించు కోకపోవడం గమనార్హం.

**జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్**

నదుల్లో భారీ యంత్రాపరికరాలతో ఇసుక తవ్వకాలు చేపట్ట రాదని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ ఈ ఆదేశాలు తమకు వర్తించ వన్నట్లుగా భారీ యంత్రాలతో ఇసుకను తోడుతూ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ప్రధాన రహదారులపై ఇసుక లారీలు వెళ్లేటప్పుడు వెనక నుండి నీళ్లు విపరీతంగా కారిపోతుండడం అందరం చూస్తూనే ఉంటాం. దీన్ని బట్టి చూస్తే యంత్రాలతో గోదావరి నదిని ఎంత లోపలి వరకు తవ్వుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే కొన్ని ఇంటెక్ వెల్ ల వద్ద గోదావరి నీరందక పరిసర గ్రామాల ప్రజలకు మంచినీటి సరఫరా జరగడం లేదు. ఇలా గోదావరిని ఇష్టానుసారంగా తవ్వేస్తూ ఉంటే భవిష్యత్తు ముందు తరాలకు భూగర్భ జలాలు అందకుండా పోయే అవకాశాలు ఉన్నాయని కొందరు మేధావులు హెచ్చరిస్తున్నప్పటికీ ఈ దుర్మార్గపు చర్యలను ఏ అధికారులు అదుపు చేయలేకపోతున్నారు. ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చే విషయంలో ఉన్న ఉత్సాహం అధికారులకు అక్రమాలను అరికట్టడంలో ఉండడం లేదని ప్రజలు భావిస్తున్నారు.

# కలిసిన మనుషులు - కలవని మనసులు..?

భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి







భద్రాచలం నియోజకవర్గంలో 2019 మరియు 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి పోదాం వీరయ్య, టిఆర్ఎస్ నుంచి డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రధాన ప్రత్యర్థులుగా పోటీ చేశారు. 2019లో పోదాం వీరయ్య గెలవగా, 2023 ఎన్నికలలో వెంకట్రావు అనూహ్యంగా విజయం సాధించి భద్రాచలం కంచుకోటలో టిఆర్ఎస్ జండా ఎగరవేశారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలలో భాగంగా తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ పరిస్థితుల్లో అప్పటికే ఓటమిపాలై తీవ్ర అసహనంతో ఉన్న వీరయ్య కు తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ గూటికి రావడం పుండు మీద కారం చల్లినట్లు అయింది. దీనికి తోడు వీరయ్య వాటమికి కారణం తను నమ్ముకున్న ప్రధాన అనుచరఘనమే అని తను గట్టిగా భావించి, కారణమైన వాళ్లను కాంగ్రెస్ పార్టీలో ఉనికి లేకుండా చేసేటందుకు పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని మండలాలలో నాయకత్వం మార్పు కి శ్రీకారం చుట్టాడు అని చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు ఎన్నికలు సమీపించి మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్ కి సీటు దక్కటం, తాను అన్ని నియోజక వర్గాలలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకునే పనిలో పడ్డారు. కానీ భద్రాచలం నియోజకవర్గం లో భిన్నమైన వాతావరణం నెలకొని ఉన్న పరిస్థితుల్లో ఈ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి బలరాం నాయక్ పెట్టారు. అప్పటికే మాజీ, తాజా ఎమ్మెల్యేల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరులో భాగంగా తాను బలైపోవచ్చు ఏమోనని భావించిన బలరాం నాయక్ వీరి ఇరువురి మధ్య సయోధ్య కుదిరించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకొని ,తమ జేబులో డబ్బులు ఖర్చు పెట్టుకుని 10 సంవత్సరాలు పార్టీని భద్రాచలం నియోజకవర్గం లో ఉనికి కోల్పోకుండా కాపాడుకుంటూ వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడగం శ్రీనివాస్ వర్గం గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటుంది. అప్పటికే జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల వలన భద్రాచలం నియోజకవర్గం లో పూర్తి పట్టు ఉన్న బుడగం శ్రీనివాస్ వర్గం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చేస్తే నియోజకవర్గంలో పట్టు సాధించే అవకాశం ఉన్నదని గ్రహించిన బలరాం నాయక్ ఆ దిశగా పావులు కదిపినట్టు సమాచారం. దానికి తగ్గట్టుగానే బలరాం నాయక్ కి భద్రాచలంలో నమ్మినబంటు మరియు ప్రధాన అనుచరుడైన భోగాల శ్రీనివాస్ రెడ్డి కి ఆ బాధ్యతలను అప్పజెప్పినట్లు ప్రచారం జరిగింది. దానికి అనుగుణంగానే భోగాల శ్రీనివాస్ రెడ్డికి స్నేహితుడైన ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ద్వారా బుడగం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కలిసి, అందరం కలిసి బలరాం నాయక్ గెలుపు కోసం పని చేయాలి అనే ఆహ్వానాన్ని ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత వీరయ్య ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి గతాన్ని మర్చిపోయి అందరం కలిసి పార్టీ కోసం పనిచేయాలి అనే నినాదాన్ని వ్యక్తపరిచినట్లు, అందుకు అనుగుణంగానే మాజీ తాజాలు ఇద్దరు సోమవారం కలిశారు అని భద్రాచలం నియోజకవర్గం లో పెద్ద చర్చ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఈ కలయిక పార్లమెంటు ఎన్నికల వరకేనా, లేక భవిష్యత్తులో కూడా కొనసాగుతుందా? వీరు కలుసుకున్నట్లు ఇద్దరి నాయకుల అనుచరుగణం కలిసి పని చేయగలరా? తద్వారా బలరాం నాయక్ యొక్క గెలుపు ఇద్దరు కలక మీద ఎంతవరకు ఆధారపడి ఉంది? ఎంతవరకు కలిసి పని చేయగలరు అనే దానిమీద చర్చించుకుంటున్న నియోజకవర్గ ప్రజలు.





# అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై కలెక్టర్ సమీక్ష


భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశమందిరం లో డిఆర్డిఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటినీ రేపటికల్లా ప్రారంభించి, మే నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలుపెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు. వేసవి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పరిశీలించాలని త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల సత్వరమే చర్యలు చేపట్టి తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరగాలని ఎం పి ఓ లను, పంచాయతీ సెక్రెటరీ లను సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న రోజుల్లో అత్యవసరమైతే తప్ప సెలవులపై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గాలి దుమ్ములు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్ లు శుభ్రంగా వుండు విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, రమేష్ కుమార్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, వి ఓ అధ్యక్షురాలు , మండల సమాఖ్య ప్రెసిడెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే : భోగల శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచల నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగం గా భోగల శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ.... రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, గతంలో



ఉన్నటువంటి పాలకుల అసమర్థత వల్ల అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థుడు బలరాం నాయక్ ని ప్రజలు గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసి మల్ల రాము, కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూనత వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు వెంకట్రావు

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామం శివారులో ఉన్న వివిఆర్ కల్యాణ మండపంలో గంగోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల శోభన్ బాబు మేనత్త కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పల్లపు లక్ష్మి, అప్పారావు గారి రెండవ కుమార్తె వివాహానికి వచ్చి నూనత వధూవరులను ఆశీర్వదించిన భద్రాచలం శాసనసభ్య తెల్లం వెంకట్రావులు సభ్యులు నల్లపు ప్రదుర్గాసాద్,జిల్లా సెల్ అధ్యక్షులు చింతి రేలా రవికుమార్ , భద్రాచలం టౌన్ అధ్య క్షులు పరిమి శ్రీనివాసరావు, దుమ్ముగూడెం పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ , అడబాల వెంకటేశ్వరరావు,డివిజన్ యూత్ అధ్యక్షులు చింతి రేలా




సుదీర్, సీనియర్ నాయకులు పూజారి సూర్య చంద్రరావు , యూత్ నాయకులు డింగి సందీప్ రెడ్డి, నాయకులు శేషు గారు ఆకారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ (ఎంఎల్) 54వ ఆవిర్భావ దినోత్సవం



**టేకులపల్లి, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

మండలం బద్దుతండలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక వర్గ రష్యా సోషలిస్టు విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ 150వ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో హర్జియా జెండాను ఎగురవేశారు. మండల కార్యదర్శి నర్సింగ్, భూక్య హర్జియాలు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం దోపిడీ లేని రాజ్యస్థాపనకై రష్యాలో కామ్రేడ్ లెనిన్ నాయకత్వంలో కార్మిక వర్గ సాయుధంగా తిరుగుబాటు చేసి జారిస్ట్ నిరంకుశ చక్రవర్తులను మట్టి కరిపించి, కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించారని పేర్కొన్నారు. భారతదేశంలో దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం 1969లో ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ అవర్భించిందని తెలిపారు. దేశంలో భూమి సమస్యలు ప్రధానంగా కూడు, గూడు, దోపిడీ లేని సమాజం సాధన కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవమే లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ అవర్భించిందని అన్నారు. లక్ష సాధన కోసం 54 సంవత్సరాలలో సీపీ రూపొందించిన ప్రతిఘటన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయాణం చేసిన చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పొట్ల రామ నరసయ్య, ఎల్లన్న, లింగన్న, పాపన్న వరకు ఎందరో వీర పుత్రులు తమ విలువైన ప్రాణాలు త్యాగం చేసి కార్మిక వర్గ జెండాను తమకు రక్తంతో మరింత ఎరుపెక్కించారని తెలిపారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి దేశంలో పీడితుల ప్రజా రాజ్యం సాధించేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



## చిన్నారి మృతి

**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

మండలంలోని సీఎస్పీ బస్తీలో గల సింగరేణి సి4 క్వార్టర్స్ లో నివాసముంటున్న సెక్యూరిటీ జమ్మేధార్ కామరాజు మనవరాలు అనిక (5) ఆదివారం అర్ధరాత్రి టాయిలెట్కు వెళ్లి వస్తుండగా కాలుజారి గడప మీద పడటంతో తల వెనుక భాగంలో బలమైన గాయమైంది. దీంతో చిన్నారి అపస్మారకస్థితిలో వెళ్లటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏరియా సింగరేణి వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు చిన్నారి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. దింతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# నేటితో పాఠశాలల్లో ముగిసిన పరీక్షలు

## - ఆనందంలో స్నేహితులతో సరదాగా విద్యార్థులు



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

వార్షిక పరీక్షలు నేటితో పూర్తి అయ్యాయి. సంవత్సరం పాటు కలిసి చదివి స్నేహ భావంతో పాఠశాలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ప్రేమానురాగాలను పంచుకున్నారు. సుమారుగా 50 రోజుల పాటు వేసవి కాల సెలవులు ఉండడంతో మన స్నేహం, చదువు ఎప్పటికి ఇలానే కొనసాగాలని కోరుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వారి స్నేహ భావాన్ని చూసి మురిసిపోయారు.

# బీమా చెక్కు అందజేత



**ఇల్లందు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం కట్టి ఆకాల మరణం చెందిన వ్యక్తి కుటుంబానికి ఆ పథకం ద్వారా రావాల్సిన భీమా చెక్కు సోమవారం ఎస్బీఐ ఇల్లెందు బ్రాంచి చీఫ్ మేనేజర్ పీసీ ప్రధాన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పట్టణంలోని నెం. 2 బస్తీకి చెందిన లోద్ అనిల్ పట్టణంలో ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా మే 2023 సంవత్సరంలో సోషల్ సెక్యూరిటి స్కీం అయిన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన స్కీంలో రూ. 430 కట్టాడన్నారు. పాలసీదారుడు అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటంబానికి స్కీం ద్వారా రావాల్సిన రూ. 2లక్షల చెక్కును అందజేసినట్లు తెలిపారు. బ్యాంక్ ఎకౌంట్ ఉన్న ప్రతీ ఒక్కరూ సామాజీక భద్రత పథకాలను దగ్గరలోని ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం నమోదు చేసుకోవాలని కోరారు. భీమా నమోదు చేసుకున్నట్లయితే వారి మరణాంతరం కుటుంబానికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకుడు ఎండీ. గౌస్ పాషా, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం




**మణుగూరు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మిట్టగూడెంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ స్వప్న కుమారి ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, కాలుష్యాన్ని నిర్మూలించాలని, మొక్కలను నాటి, అడవుల దహనాన్ని అరికట్టాలని నినదీస్తూ కళాశాల ఆవరణ నుంచి మిట్టగూడెం వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బోధనా బృందం, బోటనీ విభాగం అధ్యాపకురాలు సిహెచ్ అపర్ణ, ఎస్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కుమారి ఎం మనీషా పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో పండగలా వీడ్కోలు మహోత్సవం



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి**

బూర్గంపహాడ్ మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ఉన్న బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఈ రోజు ఎస్ ఏ-2 పరీక్షలు ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వీడ్కోలును ఒక పండగ వాతావరణాన్ని నెలకొనేలా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ విద్యార్థులకు ఉత్తేజాన్ని నింపారు . ఈ వీడ్కోలు పండగ మహో త్సవంలో విద్యార్థులను ఉద్దేశించి బ్రిలియంట్ చైర్మన్ మాట్లాడుతూ.. ఈ అకడమిక్ సంవత్సరం మొత్తం విద్యార్థులు, సైనిక్, నవోదయ, ఒలంపి యాడ్, చెకుముఖి, ఎస్ ఎఫ్ ఐ, ఇలా ఏ పరీక్షలైన మన బ్రిలియంట్ విద్యార్థు లు సాధించిన విజయాలు ఎంతో గొప్పవి అని విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతీ నైపుణ్యంలో బ్రిలియంట్ విద్యార్థులు జిల్లా లోని చరిత్ర సృష్టించడం గర్వించదగిన విషయమని విద్యార్థులను సభా వేదికగా బి ఎన్ ఆర్ కొనియాడారు. బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ ప్రసంగం అనంతరం విద్యార్థులు ఆనందకేరింతలతో డాన్సతో ఉర్రూతలూగించారు . అనంతరం విద్యార్థులకు బి ఎన్ ఆర్ చేతుల మీదుగా ఈ సంవత్సరం మెరుగైన విద్యా ర్థులకు , వివిధ నైపుణ్యాల గల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల యాజమాన్యం , అధ్యాపక బృందం పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు.

## వేపలగడ్డలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆమోదం

**- తహసీల్దార్ ముజాహిద్**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

వేపలగడ్డ గ్రామానికి చెందిన ఓటర్లు ఇకపై వేపలగడ్డ గ్రామంలోనే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఆమోదం లభించిందని తహసీల్దార్ ముజాహిద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు . ప్రస్తు తం మోరంపల్లిబంజర్ గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రం 237 ఎంపిపిఎస్ లో సుమారు 852 ఓటర్లు వేపలగడ్డకి చెందిన వారు ఉన్నారని, వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి సుమారు 2కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని, ఈ పోలింగ్ కేంద్రాన్ని గిరిజన ప్రైమరీ స్కూల్ వేపలగడ్డకు మార్చడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి ప్రపోజల్ ను ఆమోదించడం జరిగిందన్నారు. కావున ఇప్పటి నుంచి వేపల గడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ఓటర్లు తమ ఓట్లను వేపల గడ్డలోనే వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 227 ప్రభుత్వ జూని యర్ కళాశాల యొక్క పోలింగ్ స్టేషన్ పేరు తప్పుగా ఎంపిపిఎస్ బూర్గం పహాడ్‌గా నమోదు అయిందని, ఆ పోలింగ్ కేంద్రం పేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మార్చడం జరిగిందని తెలిపారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం



**బూర్గంపాడు, ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన బాణావత్ చీనా, సాములు కుమార్తె బాణావత్ నాగమణి, సుధాకర్ దంపతులను మాజీ ఎంపీటీసీ భూక్యా సేవాలాల్, మాజీ సర్పంచ్ భూక్యా ఆనందరావు, బాణావత్ నర్సింహ, నూనావత్ రెడ్యాలు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కైపు రామచంద్రారెడ్డి, ఎస్ కె. పాషా, బాలిరెడ్డి, భూక్యా శ్రీకాంత్, బానావత్ అశోక్, బానావత్ మల్సూర్లు పాల్గొన్నారు.

# పీకే ఓసి 2 ను పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు





**మణుగూరు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

మణుగూరు ఏరియాలో పీకే ఓ సి టు, పీకే ఓ సి ఫోర్ ఉపరితల గనుల వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను డైరెక్టర్ (ఆపరేషన్) ఎస్ వి కే శ్రీనివాస్, డైరెక్టర్ (పి అండ్ పి) వెంకటేశ్వర్ రెడ్డి మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. గనుల సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధిక ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతూ ఉంది . కావున సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్రభాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 2024- 25 సంవత్సరం ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 126. 5 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు కార్మికులు సూపర్వైజర్లు సమిష్టి కృషితో అదికోత్పత్తికి పాటుపడాలన్నారు. అనంతరం పీకే ఓ సీటు నూతన సైట్ ఆఫీస్ ప్రాంగణంలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి దేవత మూర్తుల చిత్రపటాలను అందజేశారు. అదే విధంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడుతున్న పర్యావరణ కోసం జీవనశైలి కార్యక్రమంలో భాగంగా పీకే ఓసి టు సైట్ ఆఫీసు నందు గల గార్డెన్ లో డైరెక్టర్ ఆపరేషన్ ఎస్ వి కె శ్రీనివాస్ డైరెక్టర్ పి. ఎన్. పి వెంకటేశ్వర రెడ్డి, మణుగూరు జిఎం దుర్గం రామచందర్ ప్రాజెక్ట్ అధికారి టి లక్ష్మీపతి గౌడ్ ఇతర అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పివి కాలనీ రోడ్ల స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు, ఓసి టు మేనేజర్ రాంబాబు, ఓసి ఫోర్ మేనేజర్ రమణారెడ్డి, ఓసి ఫర్ సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, పర్యావరణాధికారి శ్రీనివాస్ ఏరియా సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్ సర్వే అధికారి చిట్టా శ్రీనివాస్ ఇతర అధికారులు కార్మికులు ఆఫ్ లోడింగ్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : డీజీపీ రవి గుప్త







**బూర్గంపహాడ్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

సారపాక ఐటీసీ లోభద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర డిజిపి రవిగుప్త పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం డిజిపి తో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ములుగు ఎస్పీ డా. శబరీష్ ఐపిఎస్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే ఐపిఎస్, ఎస్ఐబి ఎస్పీ రాజేష్, ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహార్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే ఐపిఎస్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆర్. కె పాండా, ఎం. కె మీనా, మోహన్, రితేష్ కుమార్ , డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో మామిడి, వరి రైతులకు నష్టం





**టేకులపల్లి, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

మండలంలో గత రాత్రి కురిసిన అకాల వర్షంతో మామిడి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించగా పల్చగా కాసిన మామిడి తోటకు అకాల వర్షంతో మామిడి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. మండలంలోని చింతోని చెలక, సంపత్ నగర్, బోడు గ్రామాలలో ఉన్న మామిడి తోటల్లో మామిడి కాయలు గాలుల వల్ల నేల రాలాయి. శంభునిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వరి పొలాలు నెలకు ఓరిగాయి. అలాగే పలు గ్రామాలలో విరిగి విద్యుత్ తీగలపై పడడం వలన విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాస్తాండ గ్రామానికి చెందిన బాల పార్వతి ఇంటిపై రేకులు పగిలిపోవడంతో రెవెన్యూ అధికారులు ఇంటిని పరిశీలించారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డీజీపీ రవి గుప్తా పర్యటన

- భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం
- రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం, పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు. డీజిపి తో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్, సీఆర్పీఎఫ్ సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి, సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా, ఎస్ఐబి ఐజీపి సుమతి లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డిజిపి గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ల వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు,మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం డిజిపి తో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు ఎస్పీ డా. శబరీష్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే, ఎస్ఐబి ఎస్పీ రాజేష్, ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు ఆర్.కె పాండా, ఎం.కె మీనా, మోహన్, రితేష్ కుమార్ డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# డిస్ట్రిక్ట్స్ గవర్నర్ క్లబ్ అధికారిక పర్యటన






**బూర్గంపహాడ్ ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి**

ఐటిసి అనుబంధ సేవా సంస్థ అయిన రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక, క్లబ్ 3150 డిస్ట్రిక్ట్స్ గవర్న ర్ అయిన డాబూసిరెడ్డి శంకర్ రెడ్డి అధికారిక పర్య టన కొరకు ఆదివారం విచ్చేసారు. క్లబ్ పర్చట నకు వచ్చిన గవర్నర్ ని క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్ , సెక్రటరీ. కెవిఎస్ గోవిందరావు పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలకి ఆహ్వానించారు ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరిగింది. అందులో మొదటగా గాంధీనగర్ లోని శ్రీ సత్య సాయి మోడల్ స్కూల్ ను సందర్శించడం జరిగింది. స్కూల్ యాజమాన్యం పలు సాంస్కృతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేసారు. తదుపరి గవర్నర్ చేతులు మీదుగా పాదరక్షలు మరియు బిస్కట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే స్కూలు ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. తన సందేశంలో పిల్ల లు పెద్ద చదువులు చదువుకొని మంచి పౌరులుగా అభివృద్ధి చెంది పలు సేవాకార్యక్రమాలు చేయాలని గవర్నర్ పేర్కొన్నారు. తదుపరి అధికారిక కార్యక్ర మంలో భాగంగా గవర్నర్ ఇన్ భద్ర సారపాక క్లబ్ యొక్క రికార్డులు, కార్యక్రమాలను తనిఖీ చేసారు. రాబోయే కాలంలో నిర్వహించే కార్యక్రమాల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ తన ప్రసంగంలో మరిన్ని విస్తృత భారీ సేవాకార్య క్రమాలు చెపట్టాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ,మాజీ ప్రెసిడెంట్లు హరినారాయణ అమిత్ సింగ్ చెంగల్ రావు జగదీష్ తమష్ పుపుల్ల శ్యాం కిరణ్ రవికుమా ర్ సాయిరాం పలాప్ యాగి చంద్రశేఖర్ సౌరవ్ ముఖార్చ చాంద్ భాషా, ప్రెసిడెంట్ గా ఎలక్ట్స్ అయి న. డివియం నాయుడు రోటర్ రక్ట్స్ క్లబ్ సభ్యులు గుత్తేదారులు దుర్గాప్రసాద్ సత్యనారాయణ మహేష్ రెడ్డి, వివిఎన్.ప్రసాద్ వై సుధాకర్ రెడ్డి,యెసోబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపిఆర్ఎంఎస్ కార్డులు రెన్యువల్ చేసుకోవాలి: డీజీఎం రమేష్



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**

విశ్రాంతి సింగరేణియుల కోసం జారీ చేసిన ఆరోగ్య కార్డుల పరిమితి, కంట్రిబ్యూట రీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం- నాన్ ఎగ్జిక్యూటివ్ కార్డుల కాల పరిమితి ప్రతి ఏటా డిసెంబర్ 31వ తేదీన ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు సిపిఆర్ఎంఎస్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరు తమ కార్డులను ఏప్రిల్ 30వ తేదీ లోపు రెన్యువల్ చేసుకొని సింగరేణి యాజమాన్యం కల్పించిన అవకాశాలను సకాలంలో సద్వినియోగపరుచుకో వాలని డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్ రమేష్ ప్రకటనలు తెలిపారు. మాజీ ఉద్యోగుల సౌకర్యార్థం సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేసుకోవడానికి కొత్తగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పొందడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఎందుకుగాను సిపిఆర్ఎంఎస్ కార్డు చేసుకునే అభ్యర్థులు (భార్య భర్తలు) నేరుగా మీసేవ కేంద్రానికి సిపిఆర్ఎంఎస్ కార్డు, ఆధార్ కార్డు తీసుకెళ్లి 2000 చేయించుకొని తమ లైఫ్ సర్టిఫికెట్ గడువు పొడిగించుకో వచ్చునని తెలిపారు. కార్డు పరిమితి పెంపు వలన సింగరేణితో ఒప్పందం చేసుకున్న కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలను అంతరాయం లేకుండా పొందవచ్చునని పేర్కొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా షిఫ్ట్ టైమింగ్స్ మార్చాలి



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి :**

తీవ్రమైన ఎండల కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే యాజమాన్యం షిఫ్ట్ టైమింగ్స్ మార్పునకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఏఐటీయూసి బ్రాంచ్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మేకల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇంతకు మునుపే వినతి పత్రం అందజేశామని రోజు రోజుకి ఉష్ణోగ్ర తలు పెరుగుతున్న దృశ్య కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాలను మార్చాలని కోరారు. అదేవిధంగా పనిచేసే కార్మికులకు ఎండ తీవ్రత తగలకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులు కూడా ఎండ తీవ్ర తకు గురి అవుతున్నారని వారికి కూడా మజ్జిగ ప్యాకెట్లు, యాజమాన్యం అందజేయాలని కోరారు. మణుగూరు ఏరియాలో సివిల్ డిపార్ట్మెంట్ పనితీరు సరిగా లేదని, వాటర్ సప్లై లేనందున కార్మికులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేవలం పండుగలు, పర్వదినాల ముందు సివిల్ డిపార్ట్మెంట్ వారు మెయింటెనెన్స్ పేరుతో నీటి సరఫరాను నిలిపివేస్తున్నారని ఇది ఒక తంతుగా కొనసాగుతుందని అన్నారు. ఇది కృత్రిమ సృష్టి లేక సరియైన నిర్వహణ లేకపో వడమా అనేది అర్థం కావట్లేదని త్రాగు నీటి ఫిల్టర్ విషయంలో కూడా శ్రద్ధ వహించాలని అన్నారు. యాజమాన్యం సివిల్ డిపార్ట్మెంట్ పై దృష్టి సారించాలని బాధ్యులైన అధికారుల నుండి వివరణ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరీ కామ్రేడ్ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆదరణ సురేందర్, ఆవుల నాగరాజు, ఫిట్ సెక్రటరీ శరత్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.